క్లుప్తంగా

ఘనంగా తీజ్ వేడుకలు

డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లితండాలో శుక్రవారం తీజ్ పండుగను తండావాసులు ఘనంగా జరుపుకున్నారు. తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజించిన గోధుమ మొలకల బుట్టలను యువతులు నెత్తిన ధరించి, ఊరేగింపు నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు, యువతులు బంజారా సంప్రదాయ ఆటపాటలతో అలరించారు.అనంతరం గోధుమ బుట్టలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.

కేశాపూర్ చెరువు పరిశీలన

నిజామాబాద్ రూరల్: మండలంలోని కేశాపూర్ గ్రామ ఊర చెరువును తహసీల్దార్ అనురుద్, ఎంపీడీవో రాంనారాయణ, ఉన్నత అధికారులు శుక్రవారం పరిశీలించారు. భారీ వర్షాల నేపథ్యంలో చెరువులను, కుంటలను లోతట్టు ప్రాంతలను పరిశీలించినట్లు వారు తెలిపారు. జిల్లాకు వచ్చే రెండు రోజులు సైతం భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ నాయకులు మహేందర్ రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



నిజామాబాద్ రూరల్: నగరంలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల కరపత్రాలను ఇస్కాన్ కంఠేశ్వర్ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా కేంద్రం నిర్వాకులు రామానందరాయ గౌరదాస్ మాట్లాడుతూ..నగరంలోని ఆర్మూర్ రోడ్డులోగల శ్రీలక్ష్మీ కల్యాణ మండపంలో ఇస్కాన్ కంఠేశ్వర్ ఆధ్వర్యంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి కార్యక్రమాలను వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. మాదాసు స్వామి యాదవ్, నీతాయి చంద్ ప్రభు, బలరాంప్రభు, రామానందగోపేస్ ప్రభు, ప్రాణప్రియ ప్రభు, సర్వానంతప్రభు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన సొసైటీ చైర్మన్లు



డిచ్‌పల్లి: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని శుక్రవారం నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక సహకార సంఘాల (సొసైటీ) చైర్మన్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వం సొసైటీ చైర్మన్లు, పాలకమండలి పదవీకాలం 6 నెలలు పొడిగించినందుకు వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసి, సత్కరించారు. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ నల్లా చంద్రశేఖర్‌రెడ్డి, డైరక్టర ఆనంద్, సొసైటీ చైర్మన్లు చింత శ్రీనివాస్ రెడ్డి, చింతలపల్లి గోవర్ధన్‌రెడ్డి, నాగేశ్వరరావు, నిమ్మ మోహన్‌రెడ్డి, శ్రీదర్, జన్నారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందికి అభినందన



నిజామాబాద్ సిటీ: నగర మున్సిపాలిటీలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన, అంకితభావం, సేవాదృక్పథంతో విధులు నిర్వహించిన పలువురు అధికారులు, సిబ్బందికి శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం వారిని కమిషనర్ దిలీప్‌కుమార్ అభినందించారు. మున్సిపల్ డీఈ సుదర్శన్‌రెడ్డి, ముస్తాక్ అహ్మద్, టీపీఆర్‌వో చిదుర రమేష్‌తోపాటు పారిశుధ్య సిబ్బంది నర్సయ్య, ఆంజనేయులు, పుష్ప, ఒడ్డెమ్మ, సైదులు, విజయలక్ష్మి ఉన్నారు.

సౌండ్ బాక్స్ వితరణ

ధర్పల్లి: మండలంలోని దుబ్బాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శుక్రవారం గ్రామానికి చెందిన పిప్పెర ప్రతాప్ గౌడ్, ప్రసాద్ గౌడ్, ప్రశాంత్ గౌడ్ సౌండ్ బాక్స్ సిస్టం అందజేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కవిత, వీడీసీ చైర్మన్ నరేష్ గౌడ్, హెచ్ఎం శశికళ ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	101,600	వెండి(కిలో)	1,21,000
22 క్యారెట్స్	93,795		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	48	గాజరుగడ్డ	30	60
బెండకాయ	25	50	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	25	50	దోసకాయ	20	40
దొండకాయ	30	60	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	50	90	గోబిగడ్డ	10	20
కాకరకాయ	20	40	గోబిపువ్వు	30	60
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	40	80	కరివేపాకు	40	80
మెంతికూర	50	90	చామగడ్డ	40	80
కొత్తిమీర	40	80	చిక్కుడుకాయ	30	60
పుదీనా	40	80	గోరుచిక్కుడు	30	60
క్యాప్సికం	20	40			

–సుభాష్‌నగర్



నగరంలోని డీసీసీబీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న కుంట రమేష్‌రెడ్డి



జాతీయ పసుపుబోర్డు కార్యాలయంలో.. చైర్మన్ పల్లె గంగారెడ్డి



అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో.. ధన్‌పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో.. భూపతిరెడ్డి



జిల్లా గ్రంథాలయంలో..



టీజీఎస్‌పీ ఏడో బెటాలియన్‌లో..



డిచ్‌పల్లి తహసీల్ కార్యాలయంలో..



తెయూలో.. వీసీ యాదగిరి రావు

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ జిల్లాకేంద్రంతోపాటు అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో వీధివీధినా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ పార్టీల కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, పలు సంఘాల ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, జెండా వందనం చేశారు. అనంతరం జాతీయ గీతం ఆలపించారు. విద్యాసంస్థల్లో కొందరు విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పాఠశాలల యాజమాన్యాలు ఇటీవల విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.



మున్సిపల్ కార్యాలయంలో.. అదనపు కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే ధన్‌పాల్, కమిషనర్ దిలీప్ కుమార్



మెడికల్ కళాశాలలో..



ఇందల్వాయి తహసీల్దార్ కార్యాలయంలో...



ధర్పల్లి తహసీల్దార్ కార్యాలయంలో..



సిరికొండ తహసీల్దార్ కార్యాలయంలో..



జక్రాన్‌పల్లిలో..



రూరల్ పోలీస్‌స్టేషన్‌లో..



నిజామాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో..



నగరంలో వైఎస్సార్ అభిమాని భిక్షపతి ఆధ్వర్యంలో..



పేపర్ ఏజెంట్, బాయ్స్ యూనియన్ ఆధ్వర్యంలో..



జిల్లా పద్మశాలి సంఘంలో..



సీపీ క్యాంపు ఆఫీస్‌లో.. సీపీ సాయిచైతన్య



నిజామాబాద్ ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయంలో..



నగరంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద .. దినేష్ పటేల్



జిల్లా అగ్నిమాపకశాఖ కార్యాలయంలో..



టీఎన్జీవోస్ కార్యాలయంలో..



డిచ్‌పల్లి సాక్షి యూనిట్ కార్యాలయంలో..



న్యాయవాద పరిషత్ కార్యాలయంలో..



నిజామాబాద్ మార్కెట్ యార్డులో.. ముప్పగంగారెడ్డి



మానసిక దివ్యాంగులను అభినందిస్తున్న బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, కలెక్టర్ తదితరులు



నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



సిరికొండలోని సత్యశోధక్ పాఠశాలలో..



నగరంలోని జిల్లా బీజేపీ కార్యాలయంలో..



కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో..



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..



భరతమాత, సైనికుల వేషధారణలో న్యావనంది ప్రాథమిక పాఠశాల చిన్నారులు



పడకల్‌లో మార్చ్‌పాస్ట్ నిర్వహిస్తున్న హైస్కూల్ విద్యార్థులు



నలంద హైస్కూల్‌లో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు



మువ్వన్నెల వస్త్రధారణలో చిన్నారి

అధికారులు వేధింపులు ఆపాలి

నిజామాబాద్ సిటీ: ఆశ వర్కర్లపై అధికారుల వేధింపులను అరికట్టడంతోపాటు పని భారాన్ని తగ్గించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ కోరారు. జిల్లాకేంద్రంలోని నాందేవ్‌వాడ సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం ఆమె ఆశ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు.సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఆశలు నర్స, శోభ, స్వప్న,మహాదేవి,కవిత,పద్మ,లలిత,సుమలత, అనీషాబేగం,హనీఫా,లావణ్య,సునీత పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

నిజామాబాద్ రూరల్: నగరంలోని దుబ్బ గుమాస్తాకాలనీలోగల దుర్గాదేవి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆలయ ఆవరణలో శుక్రవారం రాత్రి నూతన ఆలయ కమిటీ ప్రమాణస్వీకారోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులచారి, నుడా చైర్మన్ కేశవేణు హాజరై, నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.5లక్షలు, తనవంతుగా లక్ష రూపాయలు అందజేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

నూతన కార్యవర్గం..

దుర్గాదేవి ఆలయ కమిటీ అధ్యక్షుడిగా అమంద్ విజయ్‌కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బోడికె బాబురావు, కోశాధికారులు ధాత్రిక వేణుగోపాల్, లవంగ సదాశివ్, ఉపాధ్యక్షులుగా మాదురి కిషన్, గంగోనె సంతోష్, గంగోనె అనిల్, కార్యదర్శులుగా అమంద్ వెంకటేశ్, అమంద్ రాకేష్, కార్యవర్గ సభ్యులుగా అజ్జన్ దుబ్బయ్య, నిచ్చంగ దానాజీ, గంగోనె ఊషన్న, గంగోనె సంతోష్, గంగోనె శ్రీనివాస్, దాత్రిక ప్రవీణ్, మహిపాల్, పాలాస రామకృష్ణ, పాంద్రవీసం హరీష్‌కుమార్, గౌరవ అధ్యక్షులుగా ఆకుల సందీప్, జోగిని మల్లేష్‌యాదవ్, గౌరవ సలహాదారులుగా భీమన్న, రాజేందర్ ఎన్నికయ్యారు.

పేకాడుతున్న 14 మంది అరెస్ట్

- రూ. లక్షా 61వేలు స్వాధీనం

డిచ్‌పల్లి: మండలంలోని లింగసముద్రం శివారులో ఉన్న ఫాంహౌస్‌పై దాడి చేసి పేకాడుతున్న 14 మందిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎండీ షరీఫ్ తెలిపారు. గురువారం రాత్రి 10 గంటల తర్వాత అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేశామన్నారు. ఫాంహౌస్‌లో 14 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.లక్షా 61వేల 500, 14 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

సంక్షిప్తం

బడిలో వంటగది ప్రారంభం

ధర్పల్లి: మండలంలోని దుబ్బాక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన వంటగది షెడ్‌ను ప్రారంభించారు. ఏఐపీఎస్ చైర్మన్ సౌజన్య, వీడీసీ చైర్మన్ నరేష్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోతన్న, మాజీ ఉపసర్పంచ్ ప్రతాప్ గౌడ్, హెచ్ఎం చంద్రకాంత్, జీపీ సెక్రెటరీ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు

సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం గ్రామానికి చెందిన పోతుగంటి నవీన్ అనే యువకుడు మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయించాడు. దాతను ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు అభినందించారు.

దాడి ఘటనలో నలుగురిపై కేసు నమోదు

మోపాల్: మండలకేంద్రంలో ఇంటి స్థలం విషయంలో జరిగిన దాడి ఘటనలో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుస్మిత శుక్రవారం తెలిపారు. వివరాలు ఇలా.. గ్రామానికి చెందిన బండమీది మధు తన పాత ఇల్లు కూల్చి అదే స్థలంలో కొత్త ఇల్లు నిర్మించుకుంటున్నాడు. ఈనెల 8న సాయంత్రం మధు వద్దకు గ్రామానికి చెందిన ఎల్లోల్ల రాజశేఖర్‌రెడ్డి, అతడి అన్న నరేష్‌రెడ్డి, తండ్రి ఎల్లోల్ల నారాయణరెడ్డి, తల్లి లక్ష్మీ వచ్చారు. ఈ స్థలం తమదంటూ మధు, వాళ్ల నాన్న బుచ్చన్నపై దాడి చేశారు. చంపేస్తామని బెదిరింపులకు దిగారు. అనంతరం మధు పోలీసులకు ఫిర్యాదు చేయగా, విచారణ చేపట్టి నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కుల బహిష్కరణ, బెదిరింపుపై విచారణ

మోపాల్: మండలంలోని సింగంపల్లిలో పల్లికొండ పోశెట్టిని కుల బహిష్కరణతోపాటు చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదు రావడంతో ఎస్ఐ సుస్మిత శుక్రవారం విచారణ చేపట్టారు. పల్లికొండ రమేష్ తమ అన్నదమ్ముళ్లపై కక్ష గట్టి కుల బహిష్కరణ చేశారని, అన్నదమ్ముళ్లను తనను చంపేందుకు రెచ్చగొడుతున్నాడని పోశెట్టి ఇటీవల పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఆయన ఫిర్యాదు మేరకు గ్రామానికి వెళ్లిన ఎస్సై దర్యాప్తు చేశారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని ఎస్సై సుస్మిత పేర్కొన్నారు.

పీసీసీ చీఫ్‌ను కలిసిన కైసర్

నిజామాబాద్ సిటీ: హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను జిల్లా కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ కైసర్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలోని పలు అంశాలపై చర్చించారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు.

క్యాన్సర్‌తో కానిస్టేబుల్ మృతి

ఖలీల్‌వాడి: నగరంలోని ఒకటో టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బొంగేవారు అనిల్ క్యాన్సర్ వ్యాధితో మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అతడు క్యాన్సర్‌తో బాధపడుతుండగా, పరిస్థితి విషమించి శుక్రవారం మృతిచెందాడు. అనిల్‌కు భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు.